క్లుప్తంగా

వినుకొండ కోటేశ్వరరావుకు సత్కారం



గుడివాడటౌన్: స్థానిక గుడ్‌మెన్ పేటకు చెందిన వినుకొండ కోటేశ్వరరావును వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం సత్కరించారు. గుంటూరులోని కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక చెప్పుల తయారీ శిక్షణా శిబిరంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి ఎక్స్‌లెన్స్ అవార్డు పొందడంతో కోటేశ్వరరావును సత్కరించారు. శిక్షణలో పాల్గొన్న 100 మంది దివ్యాంగులకు బూట్లు, చెప్పులు, లెప్రసీ రోగులకు కావలసిన పాదరక్షలు తయారీలో అత్యంత నైపుణ్యం ప్రదర్శించి ప్రశంసలు అందుకున్న వృత్తి కళాకారుడు కోటేశ్వరరావు అని కొనియాడారు. వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జోనల్ ఇన్‌చార్జి కేజే విక్టర్‌పాల్, నాయకులు సైమన్, వైఎస్సార్ సీపీ రూరల్ అధ్యక్షుడు జాన్ విక్టర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కంచెర్ల సుధాకర్, వేల్పుల నాగబాబు, అత్తాటి సాల్మన్, గంధం సైమన్‌బాబు, వేశపోగు సుందరయ్య పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ అందజేత



కూచిపూడి(మొవ్వ): మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కూచిపూడిలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు మాజీ పార్లమెంట్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే దివంగత కేపీ రెడ్డియ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు అందించిన ఫ్రీజర్ బాక్స్‌ని సోమవారం ఆ ట్రస్ట్ సభ్యులు ప్రారంభించారు. కేపీ రెడ్డియ్య కుమారులు పెనమలూరు శాసనసభ్యుడు కొలుసు పార్థసారధి, డాక్టర్ కేవీపీ సుబ్బారావు, కె.కృష్ణకాంత్‌లు రూ.95 వేలు విలువ చేసే ఫ్రీజర్ బాక్స్‌ను ట్రస్ట్‌కు అందజేశారు. అలాగే కూచిపూడిలోని సత్యసాయి కాంప్లెక్స్‌లో 21మంది పేద వృద్ధులకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లను అందించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు పిట్టు శ్రీనివాసరావు, కార్యదర్శి పాగోలు రమేష్ బాబు, కూచిపూడి నాట్యాచార్యులు డాక్టర్ వేదాంతం రాధేశ్యామ్, గౌరుపర్తి రమణ, డాక్టర్ పి.అశోక్, కంచర్ల మంత్రయ్య పాల్గొన్నారు.

మానవత సభ్యులకు సన్మానం



కైకలూరు(కలిదిండి): గాంధీ జయంతి సందర్భంగా మానవత సేవా సంస్థ సభ్యులకు వాసవీ క్లబ్ కలిదిండి గోల్డ్ అధ్యక్షుడు నూకల శ్యామలరావు గుప్తా ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కలిదిండి మానవత సేవా సంస్థ చైర్మన్ పెటేటి వివేకానంద, గౌరవ అధ్యక్షుడు మారుబోయిన రత్నారావు, అధ్యక్షుడు గోదావరి సత్యనారాయణ, రంగస్థలం ప్రముఖులు మావులూరి బాబురావు, నీలి చుక్కలు, ఎంపీటీసీ నీలి సుమన్‌లను సత్కరించి మొమెంటో బహూకరించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి చక్కా జగన్‌మోహనరావు, నీలి జయప్రకాశ్ పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి

- వాడవాడలా మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు
- సేవలను స్మరించుకున్న నేతలు, అధికారులు





మండవల్లి గాంధీ ఆశ్రమంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు ; గుడివాడలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తదితరులు

పామర్రు: జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి పిలుపునిచ్చారు. పామర్రు, గుడివాడ, కైకలూరు నియోజకవర్గాల వ్యాప్తంగా సోమవారం మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నేతల సేవలను స్మరించుకున్నారు. స్థానిక పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. గాంధీజీ దేశం కోసం చేసిన సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కోసం అందరం కలిసి కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, గ్రామ సర్పంచ్ కె.కస్తూరి, ఎంపీటీసీ తాడిశెట్టిశ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బాల వెంకటేశ్వరరెడ్డి, రైతు సలహా మండలి అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, వార్డు మెంబరు ఆరేపల్లి శ్రీహరి, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, డి.డి.ప్రసాద్, సింహాచలం, కె.శివయ్య పాల్గొన్నారు. స్థానిక సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చిన్నం ఆదినారాయణ, సభ్యులు కొల్లి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో..

స్థానిక కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మానవత జీవిత కాల సభ్యులు అల్లాడ సోమశేఖర్ సీత దంపతుల వితరణతో 15 మంది పేద వారికి నూతన వస్త్రాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ కె.స్వరూపరాణి పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షుడు ఐవీఎస్ మనోహర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శీతాల ప్రసాద్, రీజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్, మండల కార్యదర్శి పామర్తి వెంకట నారాయణ, కోశాధికారి పీటీ శ్రీనివాస్, వైస్ చైర్మన్ బొమ్మారెడ్డి కోటిరెడ్డి, సభ్యులు కొల్లా శ్రీనివాసరావు, దాలిపర్తి ప్రసాద్, వైఎస్ఎన్ ప్రసాద్, డొక్కు సుబ్రహ్మణ్యం, కె.రామ్మోహన్‌రావు, కె.శ్రీనివాసరావు, మండపాక సుబ్బారావు, సోమవరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలోని సబ్, బ్రాంచి పోస్టాఫీస్‌ల్లో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. ముళ్లపూడిలోని గాంధీ విగ్రహానికి వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, సర్పంచ్ పక్కాల అంజిబాబు, వీరంకిలాకు సెంటర్‌లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, వెంట్రప్రగడ సీతారామయ్య షాపు వద్ద గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి వేర్వేరుగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు యండూరి పిచ్చేశ్వరరావు, భవరిశెట్టి నాగేంద్ర, చెక్క ఆంజనేయులు, గోకవరపు మల్లికార్జునరావు, మాటూరి సాయిబాబు, మాటూరి సువర్చలారాణి పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో..

పెదపూడి(మొవ్వ): పెదపూడి సచివాలయంలో నాయకులు, అధికారులు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ సేవలు ఆదర్శనీయమని పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు తాతా రాంబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీఆర్వో జె.కోటేశ్వరరావు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ ఆంజనేయులు, డీఏ ఎం.అర్జునరావు, ఎఫ్ఏ చిగురుపల్లి ఏడుకొండలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో..

వెంట్రప్రగడ(పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ సచివాలయం వద్ద గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ యద్దనపూడి రామకృష్ణ వేర్వేరుగా గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి డివిజన్ వీఆర్వోల సంఘ అధ్యక్షుడు చాట్ల అజయ్ కుమార్, వీఆర్వోలు భగవంతరావు, దానియేలు నివాళులర్పించారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: స్థానిక వాసవీ ఆలయం వద్ద వాసవీ క్లబ్, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి విగ్రహాలకు వాసవీక్లబ్ అధ్యక్షుడు తమ్మన ఉమామహేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త శేషశ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవీ ఆలయ చైర్మన్ తాడికొండ ఉదయ సూర్య సుధాకరరావు, వాసవీక్లబ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నంబూరి శివనారాయణ, తాడికొండ బాలాజీరావు, నున్న కిరణ్, తమ్మన శ్రీనివాసరావు, తాడికొండ కృష్ణకుమార్, దుర్గారావు పాల్గొన్నారు.

ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం

గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి బి.శ్రీనివాస్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక సబ్ జైల్‌లో ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించి, గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నేరాలకు పాల్పడి విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని, పరివర్తన చెంది ఖైదీలు బయటకు వచ్చి కుటుంబాలతో సుఖ జీవనం సాగించాలని కోరారు. అనంతరం స్థానిక కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛభారత్ నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎంఎస్ఎస్.రాజు, జనరల్ సెక్రటరీ బి.లక్ష్మణరావు ఏపీపీ వడ్లానీ శ్రీరామచంద్రమూర్తి, ప్యానల్ అడ్వకేట్స్ ఏ.రాంబాబు, పి.పవన్‌కాంత్, డి.శివప్రసాద్, జి.జితేంద్ర, జైలు సూపరింటెండెంట్ అప్పారావు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయంలో..

గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలను మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి హాజరయ్యారు. పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు మానవత సంస్థ తరఫున దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు పెదబాబు, సభ్యులు గుర్రం శ్యామ్, కేకే బాబు, రుద్రపాక రత్నాకరరావు, కోటేశ్వరరావు, విశ్రాంత ఎస్ఐ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి జి.శివనారాయణ, వార్డు సభ్యులు ఎండీ గాలీబ్‌బాబు, గిరి కన్యాకుమారి, పిచ్చుకల రమ్య, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో..

వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఘనంగా గాంధీ జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ రఘునాథ్‌రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జలబాబు, డాక్టర్ నున్న శ్రీనివాసరావు, డాక్టర్ ఇమ్మానుయేల్, ఉదయ ప్రకాష్, నల్లూరి శ్రీనివాసరావు, ప్రొఫెసర్ పంకజ్, డాక్టర్ హరిబాబు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో..

గుడివాడరూరల్: జాతిపిత మహాత్మాగాంధీని జాతి ఉన్నంతవరకు అందరూ గుర్తించుకోవాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి ఎంపీపీ, అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నేటి యువత గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. మహాత్మాగాంధీ త్యాగాలు మరువలేనివన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ త్యాగాలను జాతి మరువదన్నారు. ఆయన భారతజాతి ఉన్నంత వరకు గుర్తు ఉండిపోతారన్నారు. ఎంపీడీఓ వెంకటరమణ, మండల పరిషత్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళి

గుడివాడటౌన్: ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్డులోని శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలు సంస్కరణలను వక్తలు వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అర్జా ప్రసాద్, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి చింతా రామకృష్ణ, సభ్యులు ఎల్ఈ వెంకటేశ్వరరావు, బి.కుటుంబరావు, బొగ్గారపు తిరుపతయ్య, పొన్నూరు సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం యాచకులకు పండ్లు పంపిణీ చేశారు.

బాపూజీ శాంతియుత మార్గం అనుసరణీయం

– ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: సత్యం, అహింసా అనే రెండు ఆదర్శాలతో మహాత్మా గాంధీ జాతికి అందించిన శాంతియుతమార్గం నేటి తరానికి అనుసరణీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా కైకలూరు కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీబొమ్మ వద్ద, దేవదాయశాఖ నిర్వహణలో మండవల్లిలో గాంధీ సేవాశ్రమంలో జరిగిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే సోమవారం పాల్గొన్నారు. గాంధీజీ స్ఫూర్తితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యా, వైద్యం, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. అలాగే దేశ రెండో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, నిమ్మల సాయి, మండల చలపతిరావు, వరద మల్లికార్జునరావు, సోము సాంబశివరావు, కె.ఉదయభాస్కర్, చల్లపల్లి నాగేశ్వరరావు, ఎం.సుబ్బారావు, ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ అగస్తే ఆదివిష్ణు, బీసీ నాయకులు చేబోయిన వీర్రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బేతపూడి ఏసేబురాజు, సర్పంచ్ మెండా ఝాన్సీ, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణ యాదవ్ పాల్గొన్నారు. అహింసా మార్గాన్ని అనుసరించి బ్రిటిష్ పాలకుల్లో మార్పును తీసుకువచ్చిన గాంధీ సిద్ధాంతాలు గొప్పవని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ చెప్పారు.

గుడివాడలో ఘన నివాళులు

గుడివాడటౌన్: గుడివాడ నియోజకవర్గంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ప్రారంభించారు. స్థానిక గాంధీ మండపంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి, కార్యదర్శి దోనేపూడి సరస్వతి, సభ్యులు పాల్గొన్నారు. శ్రీకృష్ణ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని పెద్ద గాంధీబొమ్మ విగ్రహానికి నివాళులర్పించారు. నందివాడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెయ్యల ఆదాం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఉద్యోగులు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.



కోర్టు ప్రాంగణంలో శ్రమదానం చేస్తున్న జూనియర్ జడ్జి శ్రీనివాస్



పామర్రులో నివాళులర్పిస్తున్న జ్ఞానమణి, ప్రజా ప్రతినిధులు, నాయకులు



వీరంకిలాకులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



పెదపూడిలో నివాళులర్పిస్తున్న నేతలు, అధికారులు



వెంట్రప్రగడలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ ఆశాజ్యోతి



తోట్లవల్లూరులో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



కైకలూరులో పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నవరత్నకుమారి



శ్రీకృష్ణ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



నందివాడలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ పెయ్యల ఆదాం తదితరులు



గుడివాడలో నివాళులర్పిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

దేశానికే ఆదర్శంగా సీఎం వైఎస్ జగన్ పాలన

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- ఘనంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 200వ రోజు సంబరాలు

వెంట్రప్రగడ(పెదపారుపూడి): రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు చేపడుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 200వ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన సెంటర్‌లో ఎమ్మెల్యే కైలే, వైఎస్సార్ సీపీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి, సంబరాలు చేపట్టారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి బుక్‌లెట్లను అందజేశారు.

95 శాతానికి పైగా హామీల అమలు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వంలో ఏ పథకం కావాలన్నా టీడీపీ నాయకుల చుట్టూ తిరుగుతూ ముడుపులు చెల్లించుకోవాల్సివచ్చేదన్నారు. ప్రస్తుతం వలంటీర్లే ఇళ్ల వద్దకు వచ్చి ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసి, అందిస్తున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతానికి పైగా పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామంలో అయిన ఇప్పటికీ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వచ్చిన, లేక ఫోన్ చేసి చెప్పినా, స్పందించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎంపీపీ గోగం సురేష్, ఎంపీటీసీలు జాజుల శ్రీనివాసరావు, చదలవాడ పద్మజ, గ్రామ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, జిల్లా పార్టీ కార్యదర్శి మూల్పూరి హరీష, వైఎస్సార్ సీపీ పార్టీ గ్రామ కన్వీనర్ మండవ జానకరామయ్య(మున్నా), నాయకులు ముల్పూరి చంద్రశేఖర్, కొడవళ్ల మురళీ, కుమ్మరి రాజేష్, నమా వెంకటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



వెంట్రప్రగడలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కైలే, ఎంపీపీ సురేష్ తదితరులు

సీతారామస్వామి ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

కైకలూరు: అపర భద్రాద్రిగా పేరుగడించిన కలిదిండి మండలం తాడినాడ సీతారామస్వామి ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సమక్షంలో ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు సోమవారం చేయించారు. దేవస్థాన ఎఫ్ఎఫ్ఎం చైర్మన్‌గా అల్లూరి అచ్యుత రామరాజు, ధర్మకర్తలుగా అల్లూరి శివాజీ, బండారు వీరమ్మ, చాగంటిపాటి నాగలక్ష్మి, పెన్మెత్స మౌనికదేవి, బుర్రా కృష్ణ, మారుబోయిన శ్రీరేవతి, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా అర్చకులు కందాల చక్రవర్తి ఆచార్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాలయ అభివృద్ధికి నూతన పాలకవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కూసంపూడి కనకదుర్గారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు సాగి చిన్నబ్బాయిరాజు, సాగి వెంకటరాజు, అల్లూరి సూర్యనారాయణ రాజు, సాగి వెంకట సత్యనారాయణ, పెన్మెత్స ప్రసాద్, కూసంపూడి సూర్యనారాయణరాజు, దేవస్థాన మాజీ చైర్మన్ నడింపల్లి శివాజీ రాజు, పెన్మెత్స రామకృష్ణరాజు, అల్లూరి కృష్ణంరాజు, నంబూరి వర్మరాజు, అల్లూరి రంగరాజు, జమ్ము సురేష్ బాబు, పెన్మెత్స నాగరాజు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఈఓ శ్రీనివాసరావు, చిత్రంలో ఎమ్మెల్యే డీఎన్నార్

వినాయకా.. సెలవిక

కైకలూరు: గణపతి నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా వినాయక విగ్రహాల ఊరేగింపులు, నిమజ్జనాలు సోమవారం ఉత్సాహంగా జరిగాయి. కైకలూరు కూరగాయలు, పండ్ల వర్తక సంఘం, ఆటపాకలో ఆదివినాయక యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఊరేగింపు కార్యక్రమాలను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆది వినాయకస్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు. శక్తి వేషాలు, తీన్మార్ వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. ఆటపాక గ్రామంలో ఎమ్మెల్యే డీఎన్నార్‌కు గజమాలను క్రేన్‌తో వేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రాంబాబు, నిమ్మల సాయి, తులసి పూర్ణ, పంజా నాగు, కన్నా రమేష్, కన్నా బాబు, చొప్పాలా రాము, ముక్కెళ్ల పెద్దిరాజులు, పిల్లి ప్రసాదరావు, పత్తి శ్రీనివాసరావు, పోతన మల్లికార్జునరావు, సిద్ధాబత్తుల శ్రీరామమూర్తి, పంజా రాము, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆటపాక వినాయక ఊరేగింపులో ఎమ్మెల్యే డీఎన్నార్‌ను సన్మానిస్తున్న అభిమానులు

అన్నసమారాధన

కలిదిండి మండలం పరసవానిపాలెంలో గణపతి నవరాత్రుల సందర్భంగా జరిగిన అఖండ అన్నసమారాధనలో ఎమ్మెల్యే డీఎన్నార్ పాల్గొన్నారు. భక్తులకు వడ్డన చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, పెరుమాళ్ల మల్లయ్యస్వామి, కట్టా లక్ష్మణరావు, దొడ్డాకుల పండు, దుగ్గిరాల రంగారావు, పరసా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

క్లాప్ మిత్రలకు ఆరోగ్య పరీక్షలు



మండవల్లి: గాంధీ జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్లాప్‌మిత్రలకు ఆరోగ్య పరీక్షలు కొనసాగుతున్నాయి. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ సహకారంతో, ఇప్పటి వరకు 59 మంది పారిశుద్ధ్య కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎంపీడీఓ సీకే వెంకటరమణ, ఈఓపీఆర్డీ బి ఆనందబాబు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది సహకారంతో పీహెచ్‌సీలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీకి వెళ్లే రహదారిలో ఐక్య వేదిక, ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బి.దుర్గారావు, ఐక్య వేదిక కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, టి.అప్పారావు, కె.సూర్యారావు, బి.రంగారావు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామ సభలు

మండవల్లి: ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీఓ టీకే వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధి పనులపై చర్చిస్తామన్నారు. గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.